క్లుప్తంగా

వాహనాల తనిఖీ



టేకుమట్ల(రేగొండ): రేగొండ మండలంలోని మైలారం శివారు పరకాల–భూపాలపల్లి ప్రధాన రోడ్డుపై శనివారం ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు క్షుణ్ణంగా తనిఖీ చేసి, వాహన పత్రాలను పరిశీలించారు. ప్రతీ ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు.

పౌరహక్కుల దినోత్సవం

కాటారం: గ్రామంలో కులమతాలకు అతీతంగా ప్రజలంతా ఐక్యంగా ఉంటనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని ఎస్సై శ్రీనివాస్, ఆర్ఐ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని బయ్యారంలో శనివారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. దళితులు, బడుగుబలహీన వర్గాల కోసం రాజ్యాంగంలో పొందుపర్చిన హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. హక్కులు, చట్టాలను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

భూపాలపల్లి అర్బన్: నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డిని శనివారం కలిశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలిసి ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పగడాల అనందరావు, అడ్వకేట్లు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక



మల్హర్: మండలంలోని అన్సాన్‌పల్లి గ్రామంలో మహిళ మండల అధ్యక్షురాలు, మాజీ జెడ్పీటీసీ కొండ రాజమ్మ ఆధ్వర్యంలో శనివారం మహిళ గ్రామ కమిటీని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షురాలిగా దూలం సూలోచన, ఉపాధ్యక్షురాలిగా స్వరూప, ప్రధాన కార్యదర్శిగా కొమురక్క, కోశాధికారిగా భాగ్యమ్మ, కార్యవర్గ సభ్యులను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య, మహిళ జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ పరిశీలన



మల్హర్: మండలంలోని మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలోని నర్సరీని అడిషనల్ డీఆర్‌డీఓ అవినాష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సరీలోని ప్రతి మొక్క బతికేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నాణ్యమైన మట్టిని వాడాలని పేర్కొన్నారు. ఉపాధిహామీ పథకంలో అమల్లో ఉన్న పలు పనులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎపీఓ గిరి హరీష్, ఎఫ్ఏ సుమలత ఉన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

● ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



కుట్టుమిషన్లు అందిస్తున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

టేకుమట్ల(రేగొండ): మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం రేగొండ మండలంలోని దమ్మన్నపేటలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (నాక్) ఆధ్వర్యంలో కుట్టుమిషన్‌లో శిక్షణ తరగతులను నిర్వహించగా, ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఆవిర్భావ అనంతరం మహిళలు ఎంతో ఆర్థికాభివృద్ధి సాధించారని అన్నారు. మహిళలు స్వశక్తితో ఎదిగి ఆర్థికంగా పురోగతి సాధించాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ విజయాలు సాధిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రుణాలు, చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు తోడ్పడుతుందన్నారు. కావున నేటి సమాజంలో మహిళలు వంటింటికే పరిమితం కాకుండా స్వశక్తితో ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాక్ ఏడీ గోలి రమేష్, ఏఎస్‌ఓ వినోద, ఫ్యాకల్టీ అనూష, స్థానిక సర్పంచ్ నడిపెల్లి శ్రీనివాస్‌రావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం



బహుమతి అందజేస్తున్న సత్యనారాయణరావు

చిట్యాల: క్రీడల్లో గెలుపోటములు సహజం అని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, పీసీసీ సభ్యుడు గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని 25 రోజుల నుంచి సీసీపీఎల్ క్రికెట్ క్రీడోత్సవాలు క్రీడ కమిటీ అధ్యక్షుడు చింతల మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కాగా నేడు బహుమతులు ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్యనారాయణరావు హాజరైయ్యారు. ప్రథమ బహుమతి రూ.30వేలు భూపాలపల్లికి చెందిన సుభాష్‌కాలనీ హిట్టార్స్, ద్వితీయ బహుమతి రూ.20 వేలు రాంనగర్ లేవన్ హిట్టర్స్, తృతీయ బహుమతి రూ.10వేలు కొంపల్లి లిటిల్ మాస్టర్స్ జట్లకు నగదు బహుమతులు స్పాన్సర్ చేసి ప్రదానం చేశారు. అలాగే సువిద్య డిగ్రీ కాలేజి సిబ్బంది, మాజీ సర్పంచ్ మాసు రాజయ్య స్మారకార్థం క్రీడాకారులకు షీల్డులు అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, నాయకులు ముకిరాల మధువంశీకృష్ణ, ఓరం సమ్మయ్య, శ్రీనివాస్ నాయక్, క్రీడాకారులు కట్కూరి నరేందర్, రాజ్‌కుమార్ ఉన్నారు.

సీనియర్ అసిస్టెంట్ బదిలీ!

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీకాళేశ్వరముక్తీశ్వరస్వామి ఆలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న బోడకుంట ఉమామహేశ్వర్ బదిలీ అయ్యారని తెలిసింది. జగిత్యాల జిల్లా కొండగట్టు దేవస్థానంకు బదిలీపై వెళ్తున్నట్లు సమాచారం. ఈ విషయమై దేవస్థానం ఈఓ మహేష్‌ను ఫోన్ ద్వారా సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

ఘనంగా 'గ్రాడ్యుయేషన్ డే' వేడుకలు



మల్హర్: టీచర్లు ఇచ్చిన నివేదికలను చూపుతున్న చిన్నారులు



కాళేశ్వరంలో..



పలిమెలలో..

మల్హర్: మండలంలోని పెద్దతూండ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే వేడకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని 3 నుండి 6 సంవత్సరాలలోపు చిన్నారులకు విభిన్నమైన వేషధారణ, ఆటల, పాటలతో ప్రదర్శనలు చేయించారు. చిన్నారాలకు ఎటువంటి మానసిక ఒత్తిడి లేకుండా ఆట, పాటలు, క్రమశిక్షణతో కూడిన విద్య అంగన్‌వాడీ కేంద్రాల్లోనే సాధ్యమవుతుందని టీచర్లు తెలిపారు. అనంతరం ప్రీస్కూల్ విద్యార్థులకు అభివృద్ధి నివేదికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అన్నపూర్ణ, ఆయాలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించారు. శనివారం ఐసీడీఎస్ సీడీపీఓ రాధిక ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాలు పైబడిన చిన్నారులకు ప్రాథమిక పాఠశాలలో చేర్పించేందుకు ప్రభుత్వం గ్రాడ్యుయేషన్ డే నిర్వహిస్తున్నారు. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని తెలిపారు. పాలు, గుడ్లు, పౌష్టికాహారం అన్ని విధాలుగా అందిస్తామన్నారు. ఎంపీటీసీ మమత, సూపర్‌వైజర్ నాగరాణి, టీచర్లు రాణి తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని నవాబుపేట గ్రామంలో పూర్వ ప్రాథమిక విద్య సంబంధించిన గ్రాడ్యుయేషన్ డే ను శనివారం సూపర్‌వైజర్ జయప్రద ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్ టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.

పలిమెల: మండల పరిధిలోని పలు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ డేను శనివారం నిర్వహించారు. పలిమెల, పంకెన, మోదేడు, దమ్మూరు, లెంకలగడ్డ, బూర్గుగూడెం, నీలంపల్లి, వెంచంపల్లి, బోడాయిగూడెం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో వేడుకలు నిర్వహించారు.

ప్రధాని మోదీతోనే అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న చందుపట్ల కీర్తిరెడ్డి

భూపాలపల్లి రూరల్: ప్రధాని నరేంద్ర మోదీతోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. శనివారం జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కన్నం యుగందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి కీర్తిరెడ్డి హాజరై మాట్లాడారు. సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలందరినీ పురోగతిలోకి తీసుకెళ్తుందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధికి కేటాయించే నిధులు అన్ని కేంద్రానివే అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి నిధులను కేటాయించడం లేదని బీఆర్ఎస్ నాయకులు అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని అంగన్‌వాడీ, ప్రైమరీ హెల్త్ సెంటర్లకు ప్రత్యేక నిధులను కేటాయిస్తున్నారని వివరించారు. కేంద్రం సింగరేణి కార్మికుల కోసం రూ.1680 కోట్లను కేటాయించిందని పేర్కొన్నారు. పండిత్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా స్కూల్ ఫర్ రైజింగ్ పథకం పేరిట రూ.1450కోట్లు కేటాయించారని ఈ పథకంలో భాగంగా జిల్లాలోని ఆరు స్కూళ్ల అభివృద్ధికి గాను రూ.9 కోట్లను కేటాయించినట్లు తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం ఆర్భాటంగా ప్రవేశపెట్టిన మన ఊరు మనబడి కార్యక్రమం ఏమైందని ప్రశ్నించారు. జిల్లాకు కేటాయించిన మెడికల్ కాలేజీతో పాటు వంద పడకల ఆస్పత్రికి కేంద్రం నుంచి నిధులు వస్తున్నాయని తెలిపారు. పీఎం నరేంద్ర మోదీ ప్రత్యేక్షంగా దేశ ప్రజలతో మమేకమయ్యే మన్‌కీ బాత్ 100వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని నేడు ఆదివారం ప్రజలందరూ చూసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోదీ చేపట్టిన మన్‌కీ బాత్ కార్యక్రమం ప్రపంచంలోనే గొప్పగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎరుకల గణపతి, దొంగల రాజేందర్, మధుసూదన్ రెడ్డి, నిశీధర్ రెడ్డి, మందల రఘునాథ్‌రెడ్డి, రామ్‌రెడ్డి, కొరె సుధాకర్, మునిందర్,వేషాల సత్యవతి, కడారి మాలతి పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ



అవగాహన కల్పిస్తున్న ఎస్సై

మహాముత్తారం: సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించవచ్చని ఎస్సై సుధాకర్ అన్నారు. శనివారం మండలంలోని ప్రేమ్‌నగర్ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎస్సై మాట్లాడుతూ.. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం అందరు తోడ్పడాలని గ్రామస్తులకు సూచించారు. ఎస్సైతో పాటు సీఆర్పీఎఫ్ సివిల్ పోలీసుల పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు సరికాదు

కాటారం: మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఆంగోతు సుగుణ, మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహదేవపూర్ మండల కేంద్రానికి చెందిన ఓ మహిళ శ్రీధర్‌బాబుపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. నోరు ఉందని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించబోమని హెచ్చరించారు. అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని శ్రీధర్‌బాబుకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

అనాథ చిన్నారులకు ఆర్థిక సాయం

సాక్షి స్పందన



ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

కాటారం: మండలంలోని మద్దులపల్లిలో తల్లిదండ్రుల మృతితో అనాథలుగా మారిన చిన్నారులకు పలువురు దాతలు తోడుగా నిలుస్తున్నారు. 'చిన్న వయస్సులో పెద్ద కష్టం' అనే శీర్షికన 'సాక్షి'లో గురువారం ప్రచురితమైన కథనానికి పలువురు చలించిపోయి సాకారం అందించడానికి ముందుకు వస్తున్నారు. వ్యవసాయ అధికారుల సంఘం భూపాలపల్లి శాఖ, విశ్రాంత వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర నాయకులు శనివారం చిన్నారులకు రూ.15వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనిట్ అధ్యక్షుడు వాసుదేవరెడ్డి, దేవేందర్‌రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో విద్యార్థుల ప్రతిభ



నాగుల రాజు



సిరిపురం అన్వేష్



మండల జశ్వంత్



అనిల్ కుమార్



అజ్మీర సంధ్యారాణి

చిట్యాల: జేఈఈ మెయిన్స్‌లో మండలానికి చెందిన విద్యార్థులు ప్రతిభ చాటారు. వెంచరామి గ్రామానికి చెందిన నాగుల రాజు 98.57 శాతం, రాంచంద్రాపూర్ గ్రామానికి చెందిన మండల జశ్వంత్ 97.89 శాతం, సిరిపురం అన్వేష్ 91.89 శాతం, తిర్మలాపురం గ్రామానికి చెందిన బండి అనిల్ కుమార్ 90.97 శాతం, బావుసింగ్‌పల్లి గ్రామానికి చెందిన సంధ్యారాణి 74 శాతం మార్కులు సాధించారు. విద్యార్థులు విద్వాన్ కాలేజీలో చదువుకుని జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ కనబరిచి అర్హత సాధించారు.

రామకృష్ణ ట్రస్ట్ సేవలు అభినందనీయం

ఎస్ఎస్‌తాడ్వాయి: రామకృష్ణ ట్రస్టు సేవలు అభినందనీయమని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. మండలంలోని ఎల్బాక గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి కింద పడి కాలు, చెయ్యి విరిగిన రాజుకు వైద్య ఖర్చుల నిమిత్తం సేవ ట్రస్టు చైర్మన్ బాడిష నాగరమేష్ ఆధ్వర్యంలో రూ.5వేల నగదులను జెడ్పీ చైర్‌పర్సన్ చేతుల మీదుగా శనివారం అందజేశారు. అలాగే కాటాపూర్ గ్రామానికి చెందిన పెద్ద ఆపరేషన్ చేయించుకుని ఇబ్బంది పడుతున్న సాహితికి నాగజ్యోతి చేతుల మీదుగా రూ.5వేల సాయం అందజేశారు. నర్సాపూర్‌కు చెందిన మహబూబాబాద్ డీడీ మంకిడి ఎర్రయ్య కుమారుడు ప్రదీప్‌కిరణ్ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని నాగరమేష్ పరామర్శించి, వారికి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లయ్య, ఎంపీటీసీ శ్రీనివాస్, మేడారం జాతర మాజీ చైర్మన్ నర్సయ్య, సర్పంచ్ గౌరమ్మ, నాయకులు వసంతరావు, కాయం ఎల్లయ్య, సర్పంచ్ పుల్లూరి గౌరమ్మ, కోఆప్షన్ సభ్యుడు ఎండీ దిలావర్‌ఖాన్, ట్రస్ట్ సభ్యులు బాడిశ నవీన్, ఆదినారాయణ, మహేష్, ప్రవీణ్, చౌలం వేణు, జయరాజు, వీరస్వామి, రమేష్ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

కాటారం: భద్రాచలంలో మే 5, 6 తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభల వాల్‌పోస్టర్లను శనివారం ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ఆదివాసీ వ్యతిరేక విధానాలు, సమస్యలపై ఈ మహాసభల్లో చర్చించనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. జిల్లా నుంచి ఆదివాసీ సాంస్కృతిక బృందాలు తరలివెళ్లి 3, 4 తేదీల్లో జరిగే సాంస్కృతిక కళా ఉత్సవాల్లో పాల్గొంటాయని పేర్కొన్నారు. జిల్లా నుంచి ఆదివాసీ గిరిజనులు అధిక సంఖ్యలో తరలివచ్చి మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు గుండపు రమేష్, శంకర్, మల్లేశ్, శ్రీను, విజయ్, రమేశ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయాలి



కాటారం: సమ్మె చేస్తున్న కార్యదర్శులు



టేకుమట్ల : మాట్లాడుతున్న సత్యనారాయణరావు



మహాముత్తారం: సమ్మెలో కార్యదర్శులు



మల్హర్: మౌనం పాటిస్తున్న కార్యదర్శులు



రేగొండలో..

చిట్యాల/టేకుమట్ల: పల్లెల అభివృద్ధికి అనునిత్యం కృషి చేస్తున్న జేపీఎస్, ఓపీఎస్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యూలరైజ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, పీసీసీ సభ్యులు గండ్ర సత్యనారాయణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల, టేకుమట్ల మండల కేంద్రాల్లోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న నిరవధిక సమ్మెకు శనివారం ఆయన మద్దతు ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగేళ్ల ప్రొబేషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించి వెంటనే రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా , మండల నాయకులు గుమ్మడి శ్రీదేవి, గూట్ల తిరుపతి, ముకిరాల మధువంశీకృష్ణ, ఓరం సమ్మయ్య, చిలుకల రాయకోంరు, దొడ్డి కిష్టయ్య, బానోత్ శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

మల్హర్: వివిధ కారణాలతో మృతి చెందిన జేపీఎస్, ఓపీఎస్ కార్యదర్శుల కుటుంబాలకు రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో తమను రేగ్యులరైజ్ చేయాలని కోరుతూ జేపీఎస్‌లు, ఓపీఎస్‌లు చేపడుతున్న సమ్మె శనివారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వివిధ కారణాలతో మృతి చెందిన కార్యదర్శుల చిత్రపటాలకు పూలమాల వేసి 2 నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక జాబ్ చార్ట్ ప్రకటించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జేపీఎస్‌ల మండల అధ్యక్షుడు నరేష్, ప్రధాన కార్యదర్శి కుమాస్వామి, సమ్మరాజు, ప్రసాద్, సాయిచరణ్, కుమారస్వామి, ప్రవీణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారం: తమ సర్వీసును క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి రెండవ రోజు చేరుకుంది. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు వేణుగోపాల్ మాట్లాడుతూ.. ప్రొబేషన్ కాలం నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం బాధాకరమని అన్నారు.

జేపీఎస్‌ల డిమాండ్లను పరిష్కరించాలి

కాటారం: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జేపీఎస్‌ల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శనివారం జేపీఎస్‌లు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సమ్మెకు మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మహేశ్ రవీందర్‌రావు, కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సమ్మెలో కార్యదర్శుల సంఘం నాయకులు బీరెల్లి కరుణాకర్, రాకేశ్, రవి, రజిత, సునీత, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



వెంకటాపురం(కె): కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు



వాజేడులో..

వెంకటాపురం(కె): కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని పీఏసీఎస్ అధ్యక్షుడు చిడెం మోహనరావు, జెడ్పీటీసీ పాయం రమణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు సమీపంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దళారులకు విక్రయించి నష్టపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ అంటి నాగరాజు, సొసైటీ ఉపాధ్యక్షుడు చిట్టెం ఆదినారాయణ, సీఈఓ సత్యనారాయణ, సిబ్బంది పూర్ణ, సంధ్య తదితరులు ఉన్నారు.

వాజేడు: మండల పరిధిలోని జగన్నాథపురంలో జీసీసీ ఆధ్వరంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ప్రారభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలన్నారు.

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష



పరీక్షకు హాజరైన విద్యార్థులు

కాటారం: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల పరీక్షా కేంద్రంలో శనివారం నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా కొనసాగింది. 164 మంది విద్యార్థులకు గాను 147 మంది విద్యార్థులు హాజరైనట్లు పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కిషన్‌నాయక్ తెలిపారు. విద్యార్థులు సుమారు గంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోగా సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించి కేంద్రంలోకి అనుమతించారు. పరీక్షా కేంద్రం వద్ద ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.